క్లుప్తంగా

నేడు శ్రీరామ అక్షింతలకు పూజలు

రేణిగుంట(శ్రీకాళహస్తి): అయోధ్య శ్రీరామాలయ పవిత్ర అక్షింతలు బుధవారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి చేరుకున్నాయి. అయోధ్యలో శ్రీరామ మందిరం(తీర్థ క్షేత్ర ట్రస్టు) ఆధ్వర్యంలో ఈనెల 22న విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరుగనున్న నేపథ్యంలో ప్రతి ఇంటికీ చేర్చే ప్రక్రియలో భాగంగా పట్టణంలోని కొత్తపేటలో శ్రీరామమందిరంలో గురువారం ఉదయం 9నుంచి 10.30 గంటల మధ్య అక్షింతలకు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు జరగనున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని శ్రీరామ భక్త బృందం కోరింది.

వైభవంగా పడిపూజ


పడిపూజలో పాల్గొన్న భక్తులు

ఏర్పేడు: మండలంలోని అముదూరులో మంగళవారం రాత్రి అయ్యప్పస్వామి పడిపూజ వైభవంగా జరిగింది. మాల ధరించిన భక్తులు గురుస్వామి ఆధ్వర్యంలో అరటిబద్దలతో అంబలం, పడికట్లను ఏర్పాటు చేశారు. శ్రీవినాయక, అయ్యప్ప, సుబ్రమణ్యస్వామి చిత్ర పటాలను ఉంచి విశేషాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. 18 పడిమెట్లపై కర్పూరం వెలిగించి అయ్యప్పస్వామి కీర్తనలు ఆలపిస్తూ తన్మయత్వం చెందారు. భజనలు చేశారు. అనంతరం అన్నదానం జరిగింది.

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం


యూనిఫామ్ అందజేస్తున్న హెచ్ఎం

ఏర్పేడు: విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలని ప్రధానోపాధ్యాయుడు నిర్మల్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బండారుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిఫామ్ అంద జేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం ద్వారా క్రమశిక్షణ, సమాజ సేవ, దైవ భక్తిని పెంపొందించుకోవచ్చన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కౌన్సిలర్ సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్


కాలిన నెట్ పరికరాలు


బుచ్చినాయుడుకండ్రిగ: తహసీల్దారు కార్యాలయంలోని ఇంటర్ నెట్ గదిలో మంగళవారం రాత్రి విద్యుత్ షార్టు సర్క్యూట్ అయింది. వివిధ పరికరాలు కాలి బుడిదయ్యాయి. బుధవారం నెట్ సేవలకు అంతరాయం ఏర్పడింది. ఆన్‌లైన్ సేవలకు బ్రేక్ పడింది. నెట్ సేవలు పునరుద్ధరిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ గేదెలు ఎవరివో..?




ఏర్పేడు: మండలంలోని మాధవమాల ఎస్సీ కాలనీలోకి ఎక్కడి నుంచో వచ్చిన మూడు గేదెలు సేదతీరుతున్నాయి. 15 రోజుల కిందట గేదెలు ఎక్కడి నుంచో తప్పిపోయి ఎస్సీ కాలనీకి వచ్చి చేరాయి. అప్పటి నుంచి గ్రామస్తులు గేదెలకు మేత, నీటిని అందిస్తున్నారు. గేదెలను యజమాని గుర్తించి తోలుకుని పోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ



బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని ఎంఆర్సీ వద్ద బుధవారం యూటీఎఫ్ డైరీలు, క్యాలెండర్లును యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య, కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్య ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటకృష్ణయ్య, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యురాలు దీపిక, గౌరవాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కోశాధికారి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


కొట్రమంగళం కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

రేణిగుంట: మండలంలోని గాజులమండ్యం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం రేణిగుంట డీఎస్పీ భవ్యకిషోర్ పరిశీలించారు. తండ్లం, విప్పమానుపట్టెడ, సూరప్పకశం, కొట్రమంగళం పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. సమస్యాత్మక ఘటనలకు అవకాశాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించి ఎస్పీకి నివేదికలను పంపనున్నట్లు ఆమె వివరించారు. రేణిగుంట రూరల్ సీఐ సుబ్బరాయుడు, గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ముందే పింఛన్ల సంక్రాంతి

పింఛన్ల పెంపు మొత్తంతో అవ్వాతాతల మోములో ఆనందం వెల్లివిరిసింది. బుధవారం పింఛన్ తీసుకోవడంతోనే వారి సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. సత్యవేడు నియోజకవర్గంలో సంక్రాంతికి ముందే పింఛన్ల సంక్రాంతి పండుగ మొదలైంది. తమను ఆదుకుంటున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటామని అవ్వాతాతలు సంతోషం వ్యక్తం చేశారు.

- పెంచిన రూ.3వేల పింఛన్ పంపిణీ
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్
- సత్యవేడు నియోజకవర్గంలో 621 మందికి కొత్త పింఛన్లు మంజూరు
- ఇలాంటి మేలు ఎప్పుడూ లేదని హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు


నారాయణవనంలో బుధవారం వైఎస్సార్ పెన్షన్ కానుకను అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

వరదయ్యపాళెం: నూతన సంవత్సరం కానుకగా ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పింఛన్ సొమ్మును రూ. 2750 నుంచి రూ. 3వేలకు పెంచడంపై అవ్వాతాతల్లో హర్షం వ్యక్తం అయ్యింది. అలాగే కొత్త పింఛన్లు మంజూరు చేయడంతో లబ్ధిదారుల్లో ఆనందోత్సవాలు నిండాయి. బుధవారం నుంచి అధికార యంత్రాంగం నియోజకవర్గంలో పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు పండుగ వాతావరణంలో పంపిణీని ప్రారంభించింది. ప్రస్తుతం అందిస్తున్న పింఛన్లతో పాటు సత్యవేడు నియోజకవర్గంలో అదనంగా 621 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి. ఏడు రోజులపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాలను పండుగలా నిర్వహించనున్నారు.

సత్యవేడు నియోజకవర్గంలో...

మండలం	కొత్త పింఛన్లు	పాత పింఛన్లు	మొత్తం
పిచ్చాటూరు	62	5518	5580
సత్యవేడు	131	7311	7442
నాగలాపురం	74	5478	5552
కేవీబీపురం	64	6930	6994
బుచ్చినాయుడుకండ్రిగ	62	5256	5318
వరదయ్యపాళెం	125	6604	6729
నారాయణవనం	103	6323	6426
మొత్తం	621	43420	44041

చాలా సంతోషంగా ఉంది



“ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకున్న సీఎంను ఇంతవరకు చూడలేదు. కొత్త సంవత్సరం నుంచి పింఛన్ సొమ్ము రూ.3వేలకు పెంచి ఇస్తుండడం సంతోషంగా ఉంది. పింఛన్ పెంపుతో నాలాంటి వారికి ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం లేదు. ప్రజల కష్టాలు తెలిసిన నేత సీఎం వైఎస్ జగన్. గతంలో పింఛన్ కోసం కార్యాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చేది. ఇప్పుడు ఇంటికే తెచ్చి ఇస్తున్నారు.

– మునస్వామి, పింఛన్‌దారుడు, వీకేఆర్‌వైకాలనీ

ఎప్పటికీ ఈ మేలు మరువలేం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ సొమ్ము రూ. 3వేలకు పెంచడం సంతోషంగా ఉంది. చెప్పిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము పెంచారు. ప్రతినెలా ఒకటో తేదీనే వలంటీర్ ద్వారా పింఛన్ సొమ్ము ఇంటి వద్దకే పంపుతున్నారు. గతంలో పనులు మానుకుని ప్రభుత్వ కార్యాలయాల వద్ద గంటలు, రోజుల తరబడి వేచి చూసిన ఘటనలు ఉన్నాయి. ఈ ప్రభుత్వంలో జగనన్న చేసిన మేలు ఎప్పటికీ మరువం.

– దేశమ్మ, పింఛన్‌దారురాలు, వరదయ్యపాళెం

పెద్ద కొడుకులా ఆదుకుంటున్నారు


కేవీబీపురం : నూతన పింఛన్లను అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆదిమూలం, పార్టీ నేతలు

నారాయణవనం: బిడ్డలు పట్టించుకోకపోయినా అవ్వాతాతలను ఒకటో తేదీనే పింఛన్ అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదుకుంటున్నారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. రు.3 వేలకు పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానిక సారకాయలస్వామి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆది మూలం మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వృద్ధాప్య పెన్షన్‌ను దేశంలోనే అత్యధికంగా రు.3 వేలకు పెంచి అందిస్తున్నట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తమకు తాము పోషించుకునే స్థితి రాకూడదనే వైఎస్సార్ పింఛన్ కానుకతో భరోసాను కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సిఫార్సుకు తోడు లంచాలు ఇస్తేనే ఏ పనైనా జరిగేదని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో సచివాలయాలను తీసుకొచ్చి, వివక్ష లేకుండా పారదర్శకంగా పథకాలను అర్హతే ప్రమాణికంగా అందిస్తున్నారని తెలిపారు. ఏవో గుణశేఖర్ మాట్లాడుతూ మండలంలో 6,475 మందికి పెన్షన్ కానుకను అందిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ దివాకర్ రెడ్డి, ఎంపీడీవో కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సారకాయలు, జేసీఎస్ కన్వీనర్ బాబు, ఎంపీటీసీ సభ్యులు శివశంకర్, పొన్నుస్వామి, రవి, సర్పంచ్‌లు సాయిరవి, సుబ్రమణ్యంరెడ్డి, ధర్మలింగం, నాగూరు, మురుగేశం, నాయకులు ఏకాంబరం, గురుస్వామి, చిన్నదొరై, రాజారెడ్డి, మనోహర్, సారకాయలు, హేమచంద్రారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సాయంత్రం కొత్తగా మంజూరైన 62 పింఛన్లతో పాటు జనవరి నుంచి ప్రభుత్వం పెంచిన రూ.3 వేలు వైఎస్సార్ పింఛన్ కానుక నగదును లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆదిమూలం పంపిణీ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మధుసూదన్‌రావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కేవీ చలపతి రాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సర్పంచ్ అన్నాదురై, ఎంపీటీసీ సభ్యులు శోభన్, రమేష్ రాజు, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురంలో..

కేవీబీపురం: ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పెంచిన వైఎస్సార్ పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో గత నెల వరకు 6,930 పింఛన్లు ఇస్తుండగా, ఈనెల నుంచి మరో 64 పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. మొత్తం 6,994 పింఛన్లకు గాను రూ. 2.80 కోట్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేర్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య, నేతలు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, దశరథరామిరెడ్డి, వెంకటరత్నం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మూర్తి సుబ్బన్న, బాల, హరి, రమేష్, ఎంపీడీఓ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పక్కాగా సంసిద్ధం


మాట్లాడుతున్న వెంకటనారాయణరెడ్డి

రేణిగుంట (శ్రీకాళహస్తి): రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సచివాలయ కన్వీనర్లు పక్కాగా సంసిద్ధం కావాలని జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేటర్ బి.వెంకట నారాయణరెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం తొట్టంబేడు మండల సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అభివృద్ధిని క్షేత్రస్థాయిలో వివరించాలని సూచించారు. పథకాలు అందని అర్హులను గుర్తించి వారికి అందించాలని కోరారు. సమష్టిగా పనిచేస్తే గెలుపు ఖాయమని వెల్లడించారు.

ఆరోగ్య సురక్ష ..పేదలకు రక్ష


శ్రీకాళహస్తి హెల్త్ సెంటర్‌లో వైద్య సేవలు

రేణిగుంట(శ్రీకాళహస్తి) : జగనన్న ఆరోగ్యసురక్ష పేదవాడికి భరోసా అని ఏఎంసీ చైర్మన్ జ్ఞానాంబవారి మధురెడ్డి అన్నారు. శ్రీకాళహసి పానగల్ పబ్లిక్ హెల్త్‌సెంటర్‌లో బుధవారం జగనన్న ఆరో గ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కుంటుపడిన వైద్య వ్యవస్థను జగనన్న ప్ర భుత్వం నేడు వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో మెరుగుపరచిందన్నారు. 18 వైద్య కళాశాలలను రాష్ట్రంలో నెలకొల్పి వైద్య వ్యవస్థను బలపరచిందని తెలిపారు.జగనన్న ఆరోగ్య సురక్ష కింద ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, నాయకులు బియ్యపు గోవిందరెడ్డి, పసల కృష్ణ య్య, దామోదరం రెడ్డి, శ్రీరాములు, కార్తీక్ పాల్గొన్నారు.

స్పెషలిస్టులతో వైద్య సేవలు

బుచ్చినాయుడుకండ్రిగ: జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని అధికారులు తప్పని సరిగా నిర్వహించాలని ఎంపీడీఓ సాయిలహరి అన్నా రు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో బుధవారం ఆమె వైద్య సిబ్బందితో జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వారంలో ఒక రోజు ఒక గ్రామ పంచాయతీలో జగనన్న సురక్ష ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించా లని తెలిపారు. స్పెషలిస్ట్ వైద్యులు పరీక్షలు చేసి, మందులు అందిస్తారన్నారు. శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఆరోగ్య తీవ్రత ఉన్న వారిని గుర్తించి ఉచితంగా కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం అందిస్తారని చెప్పారు. సీహెచ్ ఓ వెంటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి


రేణిగుంట : సావిత్రిబాయి పూలేకు నివాళి

రేణిగుంట(శ్రీకాళహస్తి): శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త, తొలి మహిళ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఆమె సేవలను వివరించారు. అన్నదానం చేశారు. సంఘం నాయకులు గురుసాయి, వైవీ రమణయ్య ముదిరాజ్, దినేష్, రాయలపేట సుబ్రహ్మణ్యం ముదిరాజ్, భాస్కర్‌గౌడ్, కోటిరెడ్డి, శివకృష్ణ, బొజ్జ గోవిందస్వామి ముదిరాజ్, కునాటి ఈశ్వర్ ముదిరాజ్, దినేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

రేణిగుంట: రేణిగుంటలోని ఆషా సంస్థ కార్యాలయంలో బుధవారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు జూలియన్‌రాజు, సర్పంచ్ నగేషం, కోఆప్షన్ సభ్యుడు హసన్ సాహెబ్ నివాళలర్పించారు. వారు మాట్లాడుతూ ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని విశ్వసించి 1848లో తొలి బాలిక పాఠశాలను ప్రారంభించారన్నారు. అనంతరం అన్నాసామిపల్లె పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. సంస్థ కార్యదర్శి మునీంద్ర, హెచ్ఎం సునీత గౌడ్, రాజేంద్ర, విజయ పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పార్టీ సత్యవేడు నియోజక వర్గ కన్వీనర్ నందిని, మహిళా కన్వీనర్ పార్వతి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు నీరుగట్టు నగేష్, వరదయ్యపాళెం మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, బుచ్చినాయుడుకండ్రిగ మండల కన్వీనర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాళహస్తిలో అన్నదానం

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..:

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మార్సీ కార్యాలయం వద్ద సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఎంఈఓ సరస్వతి యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు రాజమోహన్‌బాబు, అధ్యక్షుడు శశికుమార్, ప్రధాన కార్యదర్శి సురేష్ భగవాన్, సభ్యులు పాల్గొన్నారు.

నాగలాపురంలో..

నాగలాపురం: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ సావిత్రిబాయి పూలె జయంతి సందర్భంగా బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈఓ బాబయ్య, హెచ్ఎం కస్తూరయ్య అధ్యక్షతన మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

టీడీపీ ఆక్రమిత భూములు పంచాలని ధర్నా


బీఎస్పీ ఆధ్వర్యంలో దళితుల ఆందోళన

కేవీబీపురం: టీడీపీ నేతలు ఆక్రమించుకున్న భూములను గుర్తించి, అర్హులైన దళితులకు పంచాలని కోరుతూ మండలంలోని పూడి, పోలినాయుడు కండ్రిగ, రాజులకండ్రిగ గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీలు తహసీల్దార్ కా ర్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేశారు. బీఎస్పీ నేత రొక్కరోకల పరశురాముడు మాట్లాడుతూ రాజులకండ్రిగ పరిధిలోని సర్వే నంబర్ 388, 389, 390, 391లో ఉన్న ప్రభుత్వ భూములను దళితులకు పట్టాలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే నంబర్‌లో 60 ఎకరాల భూములను స్థానిక టీడీపీ నేతలు ఆక్రమించుకుని నకిలీ పాసు పుస్తకాలు సృష్టించి, బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు కూడా పొందారని ఆరోపించారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని, ఆ భూములను సర్వే చేసి స్వాధీనం చేసుకుని అర్హులకు పంచాలని కోరారు.

ఉత్సాహంగా ‘ఆడుదాం ఆంధ్రా’ పోటీలు


సత్యవేడు: ఇరుగళంలో క్రీడా సామగ్రి అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

సత్యవేడు: మండలంలో బుధవారం ఆడుదాం–ఆంధ్ర క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. సత్యవేడు 1,2,3,4 సచివాలయాలు, కాళమనాయుడుపేట, ఆరూరు, చెరివి, ఇరుగళం సచివాలయాల పరిధిలో జరిగిన క్రికెట్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కె.రవి, సర్పంచ్‌లు శేఖర్, అలిమేలు, రత్నమ్మ, ఎంపీటీసీ సభ్యులు సెల్వి, రమణయ్య, పరందాం క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆల్‌ది బెస్టు చెప్పారు. ఎంపీడీఓ మాట్లాడుతూ 8 సచివాలయాల పరిధిలో 18 టీమ్‌లు పోటీల్లో పాల్గొన్నాయని తెలిపారు. ఈఓపీఆర్డీ మునిరవికుమార్, కార్యదర్శులు ప్రకాష్, హరీష్, సునీల్, పీడీలు పాల్గొన్నారు.

క్రీడాలతో మానసిక ఉల్లాసం

బుచ్చినాయుడుకండ్రిగ: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని, విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీడీఓ సాయిలహరి తెలిపారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆడుదాం..ఆంధ్ర బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఆడుదాం..ఆంధ్రా పోటీలకు సంబంధించి 190 క్రీడా జట్లు రిజిస్ట్రేషన్ల చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఏఓ త్రివిక్రమ్‌రావు, కార్యదర్శి ఇందిరమ్మ, ఉపసర్పంచ్ మునిరాజా పాల్గొన్నారు.


వరదయ్యపాళెం: కబడ్డీ ఆడుతున్న బాలికలు

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం–1, 2 సచివాలయాలకు సంబంధించి గోవర్ధనపురం క్రీడా మైదానంలో బుధవారం ఆడుదాం–ఆంధ్ర పోటీలను నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు పోటీలను ప్రారంభించారు. ఆడుదాం ఆంధ్ర మండల కో–ఆర్డినేటర్ బందిల కుమార్, పీఈటీలు ముద్దుకృష్ణ, మనోహర్, రమేష్, పవన్ పర్యవేక్షించారు.


సత్యవేడు: క్రికెట్‌లో తలపడుతున్న క్రీడా కారులు


బీఎన్‌కండ్రిగ: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ

సమస్యల పరిష్కారానికి కృషి


కంటి అద్దాలు అందజేస్తున్న మోహనప్రియ

ఏర్పేడు: సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మోహనప్రియ అన్నారు. బుధవారం మండలంలోని ఎండీపుత్తూరు సచివాలయంలో గ్రామ సభ జరిగింది. ఆమె మాట్లాడుతూ గ్రామ సభలో గ్రామస్తులు తెలియజేసిన మురుగునీటి కాల్వలు, సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. నవంబరు 2న గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షలో కంటి పరీక్షలు చేసుకున్న 49 మందికి వైఎస్సార్ కంటి వెలుగులో అద్దాలు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి లోకముని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ పాలన సీఎం జగనన్నకే సాధ్యం


మాట్లాడుతున్న చుక్కల కిరణ్

తొట్టంబేడు (రేణిగుంట) : అవ్వ,తాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌ను రూ.3వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని చుక్కలనిడిగల్లు సర్పంచ్ చుక్కల కిరణ్ అన్నారు. చుక్కలనిడిగల్లులో బుధవారం సర్పంచ్ అధ్యక్షతన నూతనంగా మంజూరైన పింఛన్‌దారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కులమతాలు, పార్టీలు, వర్గాలు చూడకుండా అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండల అధికారులు పాల్గొన్నారు.